# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ సంపుటి : 2 సంచిక : 294 సోమవారం 24- 03 - 2025 పేజీలు : 08 వెల : 5
www.telanganamuchatlu.in



**విలేకరులు కావలెను**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209




## జీ-అలర్ట్
### దేశంలో 90 శాతం చెరువులు మాయం

దేశంలో 90 శాతం చెరువులు మాయం అయ్యాయి. చెరువుల సంఖ్య 25 లక్షల నుంచి 2 లక్షలకు పడిపోయింది. 1950లో తలసరి నీటి లభ్యత 5,000 క్యూబిక్ మీటర్లు కాగా.. అది ఇప్పుడు 1,200 క్యూబిక్ మీటర్లుగా ఉంది. సహజ నీటివనరుల అసమర్థ నిర్వహణ, వాతావరణ మార్పులు, పట్టణీకరణ దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తులో వాటర్ బంకుల్లో నీళ్లు కొనుక్కునే పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నారు.వాన నీటిని ఒడిసిపట్టలేకపోతుండడంతోనే డేంజర్ బెల్స్ మోగుతున్నాయంటున్నారు పర్యావరణ నిపుణులు. వాననీటి పరిరక్షణతో పాటు, చెరువులు పునరుద్ధరణ జరగాలంటున్నారు వాళ్లు. అలాగే వాటర్ రీసైక్లింగ్ కూడా పెద్ద ఎత్తున చేపట్టాలంటున్నారు. ఇక పట్టణాలు, కాంక్రీట్ జంగిల్స్‌గా మారుతున్నాయి. దేశవ్యాప్తంగా పట్టణ జనాభా పెరుగుతోంది. దీంతో నీటి అవసరాలు పెరిగిపోతున్నాయి. భూగర్భ జలాలను ఎడాపెడా వాడెయ్యడంతో అవి పాతాళానికి పడిపోయాయి. వీటన్నింటికి సరైన సొల్యూషన్ చూపించకపోతే, భవిష్యత్తులో నీటి చుక్క కోసం యుద్ధాలు తప్పవంటున్నారు ఎక్స్‌పర్ట్స్. గతంలో బోర్లు వేస్తే కొద్ది లోతులోనే నీళ్లు పడేవి. ఇప్పుడు హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో 2 వేల నుంచి 3 వేల అడుగుల లోతు వరకు బోర్లు వేయాల్సి వస్తోందంటున్నారు పర్యావరణవేత్తలు. దీంతో భూగర్భ జలాలు పూర్తిగా ఇంకిపోయే ప్రమాదం పొంచి ఉందంటున్నారు.పరిధిలో గతంలో 4 వేల చెరువులు ఉండేవి. వాటి వల్ల భూగర్భ జలాలు పెరిగేవి. ఇప్పుడు ఆ చెరువుల్లో చాలావరకు కబ్జా కోరల్లో చిక్కుకుని మాయమైపోయాయి. ఆ చెరువులను పునరుద్ధరించకపోతే, భవిష్యత్తులో నీటి కష్టాలు మరింత పెరుగుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## కేటీఆర్ మాస్ వార్నింగ్

ఏడాదిలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెందారన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పదేళ్లలో కేసీఆర్ చేసిన పనులనే ప్రజలు చెప్పుకుంటున్నారన్నారు. తెలంగాణలో మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దేనని జోస్యం చెప్పారు. 75ఏళ్ల దేశ చరిత్రలో కేసీఆరే నెంబర్ వన్ సీఎం అన్నారు కేటీఆర్. సీఎంగా కేసీఆర్ ఫెయిల్ కాలేదన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ మోసాల గురించి ముందే చెప్పారన్నారు. ఆయన మాటలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో స్థానిక నాయకత్వం విఫలమైందన్నారు. కేసీఆర్ కంటే రెట్టింపు సంక్షేమం అందిస్తామని అత్యాశ చూపి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు కేటీఆర్. కరీంనగర్ గడ్డ.. గులాబీ పార్టీ అడ్డా అని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కు, తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదింది కరీంనగరేనన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నుముక అన్నారాయన. కార్యకర్తలను వేధించేవారి భరతం పడతామన్నారు కేటీఆర్. కార్యకర్తలపై అన్యాయంగా కేసులు పెట్టిన పోలీసులు రిటైర్ అయినా.. విదేశాల్లో ఉన్నా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తాను కేసీఆర్ అంత మంచోడిని కాదని.. ఎవ్వరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు కేసులను ఎదుర్కొని పార్టీ కోసం నిలబడ్డ కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు కేటీఆర్. వారికి తప్పకుండా పదవులిచ్చే బాధ్యత తనదేనన్నారు. సిల్వర్ జూబ్లీ వేడుకల్లో కార్యకర్తలంతా ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే పార్టీ ఆవిర్భావ సభకు క్యాడర్ భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు అరిగోస పడుతున్నారన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ఆఖరికి బీఆర్ఎస్ పోరాడితేనే పంటలకు నీళ్లిచ్చిరన్నారు. రేవంత్‌కు మూటలు మోయడం తప్ప పాలన చేతకాదని విమర్శించారు కేటీఆర్. ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతం ఇస్తున్నామని చెప్పుకునే రేవంత్ రెడ్డి సర్కార్.. 5 డీఏలు బాకీ ఉందని ఆరోపించారు.



## ఘోర రోడ్డు ప్రమాదం




సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన చివ్వెంల మండలం బీబీగూడెం శివారులో చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు, కారు బలంగా ఢీకొనడంతో దంపతులతోపాటు ఎనిమిదేళ్ల కుమార్తె, మరో బాలుడు ఘటనా స్థలంలోనే మృతి చెందగా.. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఖమ్మం నుంచి సూర్యాపేట వెళ్తున్న బస్సు బీబీగూడెం శివారులో ఎదురుగా వస్తున్న కారును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. పెద్ద శబ్దం రావడంతో హుటాహుటిన స్థానికులు పెద్ద ఎత్తున ఘటనాస్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి సంబంధించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటీన ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు వెంటనే 2లో

## ఐదవ అతిపెద్ద దేశంగా భారత్..



భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ముందంజలోనే ఉంది. ఈ క్రమంలో %ఖీ%25లో భారతదేశ %+ఞా% వృద్ధి గత 10 సంవత్సరాలలో రెట్టింపు అయింది. 2015లో 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 4.3 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేయడం జరిగింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (%×వీఖీ%) విడుదల చేసిన డేటాలో ఈ సమాచారం ఇచ్చారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందడం వల్ల, భారతదేశ %+ఞా% 2025లో జపాన్, 2027లో జర్మనీ కంటే ముందు వరుసలో నిలవనుంది. %×వీఖీ% డేటా ప్రకారం భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. ఇది విధాన సంస్కరణలు, బలమైన ఆర్థిక వృద్ధి కారణంగా పేర్కొంది.గత 10 సంవత్సరాలలో భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తి (%+ఞా%)ని రెట్టింపు చేసి 105 శాతం వృద్ధిని నమోదు చేసిందని %×వీఖీ% డేటా తెలిపింది. 2015లో 2.1 ట్రిలియన్ డాటర్ల నుండి 2025లో 4.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. గతంలో పోల్చితే, అదే కాలంలో అమెరికా 66 శాతం, చైనా %+ఞా% 44 శాతం పెరిగాయి. దీంతో, భారతదేశం ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్ (30.3 ట్రిలియన్ డాలర్లు), చైనా (19.5 ట్రిలియన్ డాలర్లు), జర్మనీ (4.9 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (4.4 ట్రిలియన్ డాలర్లు) తర్వాత ప్రపంచంలో %+ఞా% పరంగా ఐదవ అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. %×వీఖీ% డేటా ప్రకారం, గత దశాబ్దంలో జపాన్ %+ఞా% సున్నాగా పెరగడంతో, భారతదేశం త్వరలో జపాన్‌ను అధిగమించనుంది. గత దశాబ్దంలో యునైటెడ్ 2లో

## ఐపీఎల్ మ్యాచ్.. బ్లాక్ టికెట్ల దందా..



హైదరాబాద్, మార్చి 23 : ఐపీఎల్ మ్యాచ్ నేపథ్యంలో బ్లాక్ టికెట్స్ దందాపై రాచకొండ కమిషనరేట్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. అయినా ఉప్పల్‌లో భారీగా బ్లాక్ టికెట్స్ దందా నడుస్తోంది. శని, ఆదివారాల్లో 19 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 45 బ్లాక్ టికెట్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం ముగ్గురిని, ఆదివారం 16 మందిని అరెస్ట్ చేసినట్లు రాచకొండ పోలీసులు వెల్లడించారు. వారిలో నలుగురి నుంచి 15 టికెట్లు స్వాధీనం చేసుకున్నట్లు మహేశ్వరం ఎస్‌వోటీ పోలీసులు తెలిపారు. అలాగే దేవేందర్ అగర్వాల్ నుంచి 2, గుగులోతు రాకేష్ నుంచి 4, భానోత్ 2లో

## హైదరాబాద్‌లో డీలిమిటేషన్ సమావేశం..




హైదరాబాద్: డీలిమిటేషన్ పై ఏప్రిల్ 14న హైదరాబాద్ లో సమావేశం జరగనుంది. నియోజకవర్గాల పునర్ విభజనపై తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున సమావేశం జరగనుంది. భావ సారుప్యత కలిగిన రాష్ట్రాలు, నాయకులు, సామాజిక కార్యకర్తలను ఆహ్వానించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఏప్రిల్ 14న సమావేశం తర్వాత పరేడ్ గ్రౌండ్స్‌లో బహింగ సభ నిర్వహిస్తారు. జనాభా ప్రాతిపదికన లోక్ సభ నియోజకవర్గాల పునర్ విభజన జరిగినట్లు అయితే దక్షిణాది రాష్ట్రాలు పూర్తిగా నష్టపోతాయని, ఉత్తరాదిన ఉన్న కొన్ని రాష్ట్రాలు కూడా నష్టపోతాయి. ఈ క్రమంలో ఈ అంశంపై సానుకూలంగా పార్టీలు, ఆ పార్టీల అగ్రనేతలు, ముఖ్యమంత్రులను 2లో

# ఘోర రోడ్డు ప్రమాదం

క్షతగాత్రులను ఏరియా ఆస్పత్రికి తరలించారు. బస్సు, కారు రెండు వేగంగా రావడం, మూల మలుపు తీసుకొనే క్రమంలో కారు అదుపు తప్పి బస్సును ఢీకొట్టిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో కారు నుజ్జునుజ్జయింది.తొర్రూరు మండలం కాంటెయ్యపాలెంకు చెందిన గడ్డం రవీందర్ (34) అతని భార్య రేణుక (28), వారి కూతురు రిషిత(8) అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనా స్థలంలో కారులో నుంచి మృతదేహాలను అతికష్టం మీద బయటకు తీసిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఇప్పటికే వారి బంధువులకు సమాచారం ఇచ్చారు. అయితే, కేసు నమోదు చేసుకున్న పోలీసులు, కారు వేగంగా రావడం వల్ల ఈ ప్రమాదం జరిగిందా? బస్సు వేగంగా రావడం వల్లా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడు రవీందర్ హైదరాబాద్‌లో నివాసం ఉంటూ కారు డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. కారులో బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు కావడంతో విషాద ఛాయలు అలముకున్నాయి.

# ఐపీఎల్ మ్యాచ్.. బ్లాక్ టికెట్ల దందా..

యాకుబ్ నాయక్ నుంచి 2 టిక్కెట్లను స్వాధీనం చేసుకున్నామని ఎల్బీనగర్ పోలీసులు చెప్పారు. ఇక కార్తీక అనే వ్యక్తి నుంచి 3, అప్పల సురేష్ దాస్ నుంచి 2 టికెట్లు స్వాధీనం చేసుకున్నట్లు మల్కాజిగిరి పోలీసులు పేర్కొన్నారు. మ్యాచ్ నేపథ్యంలో బ్లాక్ టికెట్ల విక్రయం జరగకుండా రాచకొండ పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు.మరోవైపు కాసేపట్లో హైదరాబాద్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో హైదరాబాద్ సన్ రైజర్స్ ఢీ కొట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఉప్పల్ స్టేడియం వద్ద అభిమానుల కోలాహలం ప్రారంభమైంది. ఉప్పల్ స్టేడియం పరిసరాలు ఆరెంజ్ రంగు సంతరించుకొంది. ఇక ఐపీఎల్ 18వ సీజన్‌లో ఉప్పల్ స్టేడియంలో మెదట మ్యాచ్ ప్రారంభంకానుంది. సొంత గడ్డపై ఈ సీజన్‌లో తొలి మ్యాచ్‌ను హైదరాబాద్ సన్ రైజర్స్ ఆడుతోన్నారు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై సన్ రైజర్స్‌కు మంచి రికార్డ్ ఉందన్న సంగతి అందరికి తెలిసిందే.

# ముత్యాలమ్మ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం, ఏపూరి, మల్లి బాబు యాదవ్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో ని ఎస్టీ కోయ గుంపు కాలనీలో ముత్యాలమ్మ పునప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, షేక్ ఫతే మహమ్మద్,డిసిసిబి డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ ను గ్రామస్తులు సాదరంగా ఆహ్వానించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని శాంతికొరకు గ్రామ దేవత ముత్యాలమ్మను పున:ప్రతిష్టం చేసుకోవడం గ్రామస్తుల అదృష్టమని, గ్రామంలో సుఖశాంతులు పాడిపంటలు అభివృద్ధి చెందాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటి నుండి బోనాలు తెచ్చి గ్రామ దేవతకు చెల్లించి తదనంతరం జరిగిన హెూమం, లక్ష్మీ పూజ గుమ్మడికాయ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపూరి మధుసూదన్ ఏపూరి పెద్దబాబు, బానోతు నరసింహ నాయక్ శీలం పుల్లయ్య కోడెం సులోచన, మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్, బానోతు చింటూ పోట్ల శ్రీకాంత్, మదార్, సుమన్ నిర్వాహకులు పటేల్ ఈసం కోటయ్య, దొర. గుంపెనపల్లి రామకృష్ణ, బొర్రా వెంకటేశ్వర్లు, కురసం కొండయ్య గోగుల బుచ్చి రాములు, ఈసం హనుమంతరావు, తెల్లబోయిన వెంకటేశ్వర్లు బొర్ర నాగేంద్రబాబు, మరియు తదితర గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





# ఐదవ అతిపెద్ద దేశంగా భారత్..

కింగ్‌డమ్ జీడీపీ 28 శాతం వృద్ధి చెందగా, ఫ్రాన్స్ జీడీపీలో 38 శాతం వృద్ధిని సాధించింది. 2015లో 2.4 ట్రిలియన్ డాలర్ల నుండి 2025 నాటికి 3.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. 50 శాతం కంటే ఎక్కువ %+ఞా% వృద్ధిని సాధించిన ఇతర అగ్ర ఆర్థిక వ్యవస్థలు రష్యా (57 శాతం), ఆస్ట్రేలియా (58 శాతం), స్పెయిన్ (50 శాతం)గా ఉన్నాయి. భారతదేశ %+ఞా% వృద్ధిని అపూర్వమైన రేటుతో చూపిస్తున్న %×వీఖీ% డేటాను బిజెపి మంత్రి అమిత్ మాల్వియా తన అధికారిక %శ% పోస్ట్ ద్వారా పంచుకున్నారుఈ వృద్ధి వేగం భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక సూపర్ పవర్‌గా నిలబెట్టింది. 2025 నాటికి జపాన్‌ను, 2027 నాటికి జర్మనీని అధిగమిస్తుందని బీజేపీ నాయకుడు అమిత్ మాల్వియా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో షేర్ చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ అసాధారణ విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి, ఆయన ప్రభుత్వ అవిశ్రాంత కృషికి నిదర్శనమని మాల్వియా పేర్కొన్నారు. చురుకైన ఆర్థిక విధానాలు, సాహసోపేతమైన నిర్మాణాత్మక సంస్కరణలు, వ్యాపారాన్ని సులభతరం చేయడంపై అవిశ్రాంత దృష్టి ద్వారా, మోదీ ప్రభుత్వం భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మార్చింది.

# హైదరాబాద్‌లో డీలిమిటేషన్ సమావేశం..

హైదరాబాద్ సమావేశానికి పిలవాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అంతేకాకుండా వివిధ రంగాలకు చెందిన మేధావులను కూడా పిలవాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. మరి ఈ సమావేశానికి బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ వస్తారా.. రారా.. అన్నది సందిగ్ధం.. కాగా డీలిమిటేషన్ పై రెండో సమావేశం తెలంగాణలోని హైదరాబాద్‌లో నిర్వహిస్తామని నిన్న (శనివారం) చెన్నైలో జరిగిన డీలిమిటేషన్ సమావేశంలో తమిళనాడు సీఎం స్టాలిన్ అన్నారు. స్పందించారు. "ఈ పుణ్యభూమి అంబేద్కర్ మహనీయుడు రాసిన రాజ్యాంగం వల్ల సమాఖ్య స్ఫూర్తిని, సామాజిక న్యాయాన్ని, సమాన హక్కులను పొందింది. రాజ్య విస్తరణ కాంక్ష, రాజకీయ ప్రయోజన ఆకాంక్షతో డీలిమిటేషన్‌ను అస్త్రంగా ప్రయోగించి వీటిని విచ్ఛిన్నం చేస్తామంటే మౌనంగా ఉండలేం. ఉత్తరాదిని గౌరవిస్తాం.. దక్షిణాది హక్కుల విషయంలో రాజీపడం" అని స్పష్టం చేశారు. ఈ ధర్మ పోరాటానికి చెన్నై శ్రీకారం చుట్టిందని, న్యాయం జరిగే వరకు, ధర్మం గెలిచే వరకు హైదరాబాద్ ఆకారం ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# తాటికాయల బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా పెసరు వెంకటేష్

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**
మండలంలోని తాటికాయల గ్రామంలో భారతీయ జనతా పార్టీ నూతన గ్రామ శాఖ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. పార్టీ కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా పెసరు వెంకటేష్ ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా ననుబాల కుమారస్వామి, దువ్వల అఖిల్ బాధ్యతలు స్వీకరించారు.ప్రధాన కార్యదర్శిగా పెసరు ప్రసాద్, కోశాధికారులుగా పెసరు రాజు, పెసరు శివకృష్ణ, పెసరు ప్రణయ్ కుమార్ ఎంపికయ్యారు. యూత్ అధ్యక్షుడిగా కొండబోయిన మహేష్ నియమితులయ్యారు. కార్యదర్శులుగా ననుబాల ప్రవీణ్, బత్తిని సాయి చందర్ బాధ్యతలు చేపట్టారు.ముఖ్య సలహాదారులుగా చింతకింది వెంకటేశ్వర్లు, పెసరు వేణు, మునిగల బాలరాజ్, తొట్టె కుమార్ ఎంపికయ్యారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా నేరెళ్ల సంజీవ్, సోషల్



మీడియా ఇన్‌చార్జిగా సట్ల వినయ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు వెంకట్ స్వామి, వల్లాల అనిల్, పెసరు తిరుపతి, ననుబాల సర్వేశ్వర్, చల్ల శివకృష్ణ, చొక్కం రాజు పాల్గొన్నారు. బూత్ అధ్యక్షులుగా చింతకింది వెంకటేశ్వర్లు, పిట్టల హరీష్ ఎంపికయ్యారు. కొత్తగా ఎన్నికైన కమిటీ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తుందని నాయకులు తెలిపారు.

# ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా గుర్రాలపాడులో గుర్రాలపాడు నుంచి కోటనారాయణపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి, వెంకటగిరిలో వెంకటగిరి ఎస్సీ, బీసీ కాలనీ నుంచి గుదిమళ్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి, గుదిమళ్లలో గుదిమళ్ల నుంచి తొర్రివాగు డొంక వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గుదిమళ్లలో జరుగుతున్న తిరుపతమ్మ తల్లి జాతరకు హాజరయ్యారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో మంత్రి పొంగులేటిని ఘనంగా సత్కరించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జుడియో షోరూమ్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జుడియో షోరూమ్ ను ఆదివారం ప్రారంభించారు. నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, ఉకంటి గోపాల్ రావు, ఆళ్ల మురళి, బానోత్ విజయబాయి తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU తెలుగు దిన పత్రిక

# రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ శ్రేణులంతా కదిలిరావాలి

## జై సంవిధాన్.. జిల్లా సదస్సులో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘూరాం రెడ్డి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదకర పరిస్థితిలో ఉందని, రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కలిసి రావాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తగూడెంలోని కెసిఓఏ క్లబ్ లో జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ జిల్లాస్థాయి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తున్న రాజ్యాంగాన్ని పూర్తిగా తొలగించాలని బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని తెలిపారు. ఆనాడు స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్సే అని, ఈనాడు రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత కూడా కాంగ్రెస్ పై ఉందని.. కాంగ్రెస్ కార్యకర్తలంతా సైనికుల్లా పోరాడుదామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో.. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా



నాయకులు ఆళ్ళ మురళి, కొప్పుల చంద్రశేఖర్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# నవమికి సీఎం సారొస్తారు...!

- అంచనాకు మించి భక్తులు వేడుకలకు హాజరయ్యే అవకాశం ఉంది
- భారీ ఏర్పాట్లు చేయండి
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి సమీక్షా సమావేశం
- వేడుకలకు సిద్ధమవుతున్న మిథిలా స్టేడియం పరిశీలన

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఏప్రిల్ మొదటి వారంలో జరిగే శ్రీ రామనవమి మహోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని , ఈసారి అంచనాకు మించి భక్తులు కూడా ఎక్కువగా హాజరయ్యే అవకాశం ఉందని కావున ఎవరికీ అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నవమి ఏర్పాట్ల పై మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్ బి, విద్యుత్, ఆర్ డబ్ల్యూ ఎస్, శానిటేషన్, హెల్త్, రవాణా, ఫైర్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులను నవమికి జరుగుతున్న ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు నవమి వేడుకలకు సిద్దమవుతున్న మిథిలా స్టేడియాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... శ్రీరామనవమి, పట్టాభిషేకానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ అన్ని జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి అధికంగా ఉన్నందున మంచినీటి కేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేయాలన్నారు. స్నానఘట్టాలను, ఆలయ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే అతిథులందరికీ కావాల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వీలైనన్ని ఎక్కువగా ప్రాథమిక చికిత్సా కేంద్రాలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. కల్యాణం అనంతరం స్వామి వార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా దర్శన భాగ్యం కల్పించాలని తెలిపారు. ట్రాఫిక్ కు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా ముందుగానే ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉంచుకుని నవమి ఉత్సవాలను అట్టహాసంగా జరపాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఆర్డీవో దామోదర్ , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దేశ ఉజ్వల భవిష్యత్తు కు జై బాపు,జై భీం, జై సంవిధాన్

**-రాజ్యాంగ రక్షణే ప్రధాన లక్ష్యం**

**-జై బాపు, జై భీం, జై సంవిధాన్ సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ నాయకులు**






**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
మనదేశ ఉజ్వల భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఖమ్మం, పాలేరు నియోజక వర్గాల జై బాపు, జై భీం, జై సంవిధాన్ ఇంచార్జి రాష్ట్ర రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీ మల్ రెడ్డి రాంరెడ్డి,మధిర, వైరా నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ నేతలకు సూచించారు. ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం, జిల్లా స్థాయి సమీక్షా,సమావేశం నిర్వహించ నైనది, ఈ సమావేశంలో ఏఐసీసీ,టిపిసిసి, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, సిటి,బ్లాక్ మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం, పాలేరు నియోజక వర్గాల జై బాపు, జై భీం, జై సంవిధాన్ ఇంచార్జి రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీ మాల్ రెడ్డి రాంరెడ్డి తో పాటు వైరా, మధిర నియోజక వర్గాల ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్, వైరా,సత్తుపల్లి ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమాయి, మాజీ ఎమ్మెల్సీ లు ,బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వర రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశం నేడు విపత్కర పరిస్థితి ఎదుర్కొంటుందని పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ మోడీ మార్క్ పాలన సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలించాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నారని మండిపడ్డారు. దేశ ప్రజలకు సమాన హక్కులు, సమాన స్వేఛ్ఛ, సమన్యాయం కల్పిస్తూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూ నేటి బిజెపి ప్రభుత్వ తీరు తీవ్ర అక్షేపనీయంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను హరిస్తూ కట్టుబొట్టు, తిండి, పూజపై ఆంక్షలు విదిస్తూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉందని స్పష్టం చేశారు. మనకు అహింస, శాంతి, సిద్ధాంతాలను అలవరించిన మహాత్ముని స్మరించుకుంటూ, రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అని అందుకే జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని ,బిజెపి తీరును పెద్దయెత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ,ప్రతిగడపకు వెళ్లాలని దిశా నిర్దేశం చేసినారు.

ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అద్యక్షులు మహ్మద్ జావేద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, టి పి సి సి అధికార ప్రతినిది కొరివి వెంకటరత్నం,జిల్లా అనుబంధ సంఘాల అద్యక్షులు దొబ్బల సౌజన్య,సయ్యద్ గౌస్, యడ్లపల్లి సంతోష్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, పి సి సి సభ్యులు ప్రతాప్ రెడ్డి, వడ్డే నారాయణరావు, బ్లాక్ ,మండల,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు దిరిసాల చిన్న వేంకటేశ్వరరావు,యర్రం బాల గంగాధర్ తిలక్,కందుల వీరబాబు, కళ్లెం వెంకటరెడ్డి, మట్టే గురవయ్య,కొమ్మినేని రమేష్, గాలి దుర్గారావు,సూరంశెట్టి కిషోర్,వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, శీలం వెంకటనర్సిరెడ్డి, స్వర్ణ నరేందర్,మాలోత్ మంగిలాల్ నాయక్, తలారి చంద్రప్రకాష్ , కాసర చంద్రశేఖర్ రెడ్డి,కాపా సుధాకర్, ఎదునూరి సీతారాములు,గాదే చెన్నారావు, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బండి మాధవరావు ,మధిర అగ్రికల్చర్ మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పత్తిపాటి లక్ష్మీకాంతమ్మ కు సేవారత్న పురస్కారం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**గత 30 సంవత్సరాలుగా ఖమ్మం జిల్లాలో మహిళా సాధికారత, మూఢ నమ్మకాల నిర్మూలన, బాలల హక్కులపై ఉద్యమిస్తున్న సామాజిక ఉద్యమకారిణి.. మాస్ ఎన్జీఓ అధ్యక్షురాలు పత్తిపాటి లక్ష్మీకాంతమ్మను మరో పురస్కారం వరించింది. హైదరాబాద్ కి చెందిన ప్రముఖ సామాజిక సేవా సంస్థ లెజెండ్.. సేవారత్న అవార్డుతో లక్ష్మీకాంతమ్మను సత్కరించింది. హైదరాబాద్ లోని స్వాగత్ హోటల్ లో ఆదివారం జరిగిన సన్మాన కార్యక్రమం లో లెజెండ్ సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రముఖ జ్యోతిష్కులు దైవజ్ఞ శర్మ ల చేతుల మీదుగా ఈ అవార్డును లక్ష్మీకాంతమ్మ అందుకున్నారు.



# అగర్వాల్ సేవాదళ్ శ్రీ బాలాజీ మందిర్ ట్రస్ట్" వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.....

**తెలంగాణ ముచ్చట్లు ::** ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్ లోని అగర్వాల్ సేవాదళ్ శ్రీ బాలాజీ మందిర్ ట్రస్ట్" వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ఉచిత శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు అగర్వాల్ సేవాదళ్ శ్రీ బాలాజీ మందిర్ ట్రస్ట్ అన్ని రకాల వైద్య సేవలతో కూడిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో రక్త పరీక్షలు, బీపీ, షుగర్,గైనకలజీ,ఆర్థో,ఈసీజీ ,ఈ ఎన్ టి , పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి తగిన సేవలు అందించాలని సూచించారు. సమాజ శ్రేయస్సులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు కోసం తనవంతు తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, నాయకులు రఘునాథ్ రెడ్డి, పాండు ముదిరాజ్,నరేందర్ బల్లా, అశోక్, రాజు,పురుషోత్తం తివారి, దినేష్ వైద్య సిబ్బంది కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపైన చర్యలు తప్పవు

## వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు



**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
ఆదివారం రోజు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు వనపర్తి సీఐ,ఎం. క్రిష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై,హరిప్రసాద్,గార్ల ఆధ్వర్యంలో సీఐలు – 02, ఎస్సైలు –12 మంది మొత్తం 88 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి వనపర్తి టౌన్ పోలీస్టేషన్ పరిధిలోని రాంనగర్ కాలనీలలో పోలీసులు ఆకస్మికంగా కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించి సుమారు 300 ఇళ్లను సోదాలు చేశారు.
పత్రాలు సరిగా లేని మరియు నెంబర్ ప్లేట్ లేని
1,కార్లు 3, ఆటో ,62 ద్విచక్రవాహనాలు
మొత్తం 66 వాహనాలు అదుపులోకి తీసుకొని సీజ్ చేసి వనపర్తి టౌన్ పోలీస్టేషన్ కు తీసుకువెళ్లారు. సంబంధిత వాహనాల యజమానులు తమ వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని అన్నారు.

ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుట్కా ల మరియు గుడుంబా తయారీ, గంజాయిని విక్రహిచడం, పీడీస్ రైస్ అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుడుంబా,గుట్కా,గంజాయి లాంటి అక్రమ వ్యాపారం, చట్ట వ్యతిరేకమైన కార్యాకలాపాలకు పాల్పడకూడదన్నారు.

వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు.
డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు.

చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. వాహనాల సంబందించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సూరెన్స్ వర్తించదు మరియు ఇన్సూరెన్స్ గడువు ముగిషాక ముందే దానిని రెనివల్ చేపించుకోవాలని సూచించారు. మహిళల భద్రతే పోలీసుల లక్ష్యం అన్నారు. మహిళలు, యువతులు, చిన్నపిల్లలతో మర్యాదగా ప్రవర్తించి వారిని గౌరవించాలి.

మన కుటుంబ సభ్యులతో ఎంత మర్యాదగా ఉంటామో బయట వారితో కూడా అలాగే మెదలాలని సూచించారు.

మహిళ పట్ల, చిన్న పిల్లలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు.ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులుగా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చే అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ప్రజల రక్షణ, ప్రజలకు పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు.

కాలనలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. మీ కాలనీ లో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే డయల్ 100 కు గాని సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు.

సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని మనకు తెలిసినటువంటి నెంబర్ నుంచి వచ్చిన మెసేజ్లను లింకును ఓపెన్ చేయొద్దని, అత్యాశకు పోయి లాటరీ వచ్చిందని, లోన్ వచ్చిందని వచ్చిన, ఏదైనా గిఫ్ట్ లు వచ్చాయని ఫోన్ కాల్స్ వచ్చిన మెసేజ్ లు వచ్చినా వెంటనే వాటికి సమాధానమిస్తూ ఓటిపి లను పిన్ నెంబర్లను చెప్పకూడదు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన ట్లయితే వెంటనే 1930 లేదా డయాల్ 100 కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి సిఐ, ఎం, కృష్ణ, కొత్తకోట సిఐ, రాంబాబువనపర్తి పట్టణ ఎస్సై ,హరిప్రసాద్,వనపర్తి రూరల్ ఎస్సై, జలేందర్ రెడ్డి, అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, మరియు కానిస్టేబుల్స్, మహిళ కానిస్టేబుళు ,, హొంగార్డ్స్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు,జై భీమ్, జై సంవిధాన్

### నినాదాలతో – ఎమ్మెల్యే మట్టా రాగమయి

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**
ఆదివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో “ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ “ సదస్సు కార్యక్రమం లో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ సదస్సు లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ,గౌరవిస్తూ పాలన చేయాల్సిన నాయకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ నేడు ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నారు అని అన్నారు.దేశ ప్రజలకు సమాన హక్కులు, సామాన్య న్యాయం కల్పిస్తూ, రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తిని కాలరాస్తూ నేటి బిజెపి పాలకుల తీరు తీవ్ర ఆక్షేపణీయంగా ఉంది అని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ కట్టు,బొట్టు, తిండి, భోజనం పై ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులను భంగం కలిగిస్తున్నారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారతీయులుగా మన అందరిపై ఉంది అని తెలిపారు.మనకు అహింస శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్మా గాంధీజీ ని స్మరించుకుందాం.రాజ్యాంగం ద్వారా




ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనను కాపాడుకుందాం. అందుకే జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ నినాదాలతో రాష్ట్రంలో గ్రామాల్లో పట్టణాల్లో ఉద్యమించాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ పువల్ల దుర్గా ప్రసాద్, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు, తల్లాడ, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ పొలిటికల్ జెఏసి రైతు విభాగం ఆవిర్భావం

### రాష్ట్ర అధ్యక్షునిగా పాండురంగ యాదవ్ ను నియమించిన రాచాల

### రైతుల ఆత్మహత్యలు నివారించి ,నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలి

### బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**ప్రతి నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న బీసీ పొలిటికల్ జేఏసి...రైతాంగ సమస్యలపై కూడా పోరాటం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ బషీర్ బాగ్ లోని ప్రెస్ క్లబ్లో బీసీ పొలిటికల్ జేఏసీ రైతు విభాగం ఆవిర్భావ సమావేశం ఏర్పాటు చేశారు.రైతు విభాగం రాష్ట్ర కన్వీనరుగా మక్తల్ నియోజకవర్గానికి చెందిన మారమోని పాండురంగ యాదవ్ గారిని రాచాల యుగంధర్ గౌడ్ నియమించారు.

ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ.. రైతుల ఆత్మహత్యల నివారణకు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసి, రైతుల ఆత్మహత్యలు పూర్తిగా నివారించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పంటల బీమా పథకాన్ని పటిష్టంగా అమలు చేసి, అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు వెంటనే రైతు పరిహారం చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాల వారీగా నష్టపోయిన రైతుల వివరాలు సేకరించాలని, నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు పంపిణీ చేయాలని కోరారు. రైతులు పండించిన పంటకు తావే రేటు నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని, అప్పుడే రైతులకు ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు.నూతన కన్వీనరుగా నియమితులైన పాండురంగ యాదవ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో రాష్ట్ర కన్వీనరుగా నియమించిన రాచాల యుగంధర్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా కమిటీలు వేసి, దేశానికి అన్నం పెట్టే రైతుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు గూడుషా, తిరుపతయ్య, శివన్న, నాగన్న, కుమ్మరి తిరుపతయ్య, వెంకటయ్య, రాజు, తిరుమలేశ్, శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టులు చేసిన పోలీసులు

### రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### వనపర్తి ఆశ వర్కర్స్ జిల్లా ఆశ ఉపాధ్యక్షురాలు గిరిజ

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
ప్రజా పాలనా అని చెప్పుకుంటున్న రాష్ట్ర కాంగ్రెస్ ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆశ వర్కర్లకు అర్ధ రాత్రి అక్రమ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్ కు తరలించడం హేయమైన చర్య అని వనపర్తి జిల్లా ఆశా వర్కర్ల ఉపాధ్యక్షురాలు గిరిజ అన్నారు.ఆదివారం రాత్రి జిల్లా ఉపాధ్యక్షురాలు గిరిజను గృహ నిర్భంధం చేయడం.అలాగే లక్ష్మి,మహేశ్వరినీ పెద్దమందడిలో అరెస్టు చేసి పెద్దమందడి పోలీసు స్టేషన్ కి తరలించడం జరిగింది. సోమవారం హైదరాబాద్ లోని కోఠి వైద్య,ఆరోగ్య శాఖ రాష్ట్ర కమిషనర్ వద్ద జరగనున్న మహా ధర్నా వెళ్లకుండా ముందస్తు అరెస్టులు పోలీసులు చేయడం జరిగింది.ఆశ వర్కర్లకు రూ.18,000/ – వేల నెల జీతం ఇవ్వాలి.రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షల రూపాయలు ఆశ వర్కర్లకు ఇవ్వాలి.వీటిలో సగం పింఛన్ రూపంలో అందజేయాలి.గత ప్రభుత్వ ఇచ్చిన హామీ ప్రకారం ప్రసూతి కల్పిస్తూ వెంటనే జీవో ఉత్తిర్వులు జారీ చేయాలి.గత సం. పోలియో చుక్కలు వేసిన వేతనాన్ని చెల్లించాలి.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ అస్ప్రతులో రెస్ట్ రూం ఏర్పాటు చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం సరైనది కాదు.వీటిని తీవ్రం ఖండిస్తున్నామని అన్నారు.ఆశ వర్కర్లకు అరెస్టులు చేయడం,నిరంకుశ పాలనను తలపిస్తోందని అన్నారు.రేవంత్ రెడ్డి సర్కారు వెంటనే స్పందించి పరిష్కరించాలి. పనికి తగ్గ గౌరవ వేతనం ఇవ్వాలన్నారు.మాకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# గ్రామాల్లో జోరుగా సిసి రోడ్ల నిర్మాణ పనులు

**ప్రజలకు తీరనున్న రోడ్డు కష్టాలు**

**మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గట్టు దయాకర్**





**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** ఎద్దమందడి మండలంలోని వివిధ గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం పనులు జోరుగా కొనసాగుతున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది మండలంలో సిసి రోడ్లు నిర్మించడానికి నిధులు మంజూరు కావడంతో జోరుగా పనులు కొనసాగుతున్నాయి. పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గట్టు దయాకర్ సిసి రోడ్ల నిర్మాణ పనులలో భాగంగా ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ హామీ పథకం గ్రామాలను సీసీ రోడ్లు నిర్మించడం వలన గ్రామాల రూపురేఖలు మారిపోతున్నాయి. గత కొంతకాలంగా గ్రామాల వీధులలో అంతర్గత రోడ్లు అద్వానంగా ఉండేది. వర్షాకాలం వస్తే రోడ్లన్నీ బురుద మరీ గా ప్రజలు నానా అవస్థలు పడేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఎమ్మెల్యే మేఘా రెడ్డి కృషితో నిధులు అధికంగా మంజూరు కావడంతో సిసి రోడ్లు నిర్మాణం పనులు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డికి గట్టు దయాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆత్మీయత.... మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కొత్తగూడెం క్లబ్ లో కొత్తగూడెం నియోజకవర్గ ముస్లిం సోదరులకు మంత్రి పొంగులేటి ఇఫ్తార్ దావత్
- 1000మందికి పైగా ముస్లిం సోదరులు హాజరు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు...ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కొత్తగూడెం క్లబ్ లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఆదివారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి హాజరైన ఈ ఇఫ్తార్ దావత్ లో నియోజకవర్గంలోని సుమారు 1000మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ%ొ% ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.







# చంద్రబాబుపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన -టీడిపి నాయకులు హరిష్ చంద్ర




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
మాజీ సీఎం కేసీఆర్ ఏపీ సీఎం చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై స్పందిస్తూ తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంటు హడ్ హాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ చంద్ర మాట్లాడుతూ...మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లి లోని తన ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆంధ్రా లో చంద్రబాబు కూటమి కట్టడం వల్లే గెలిచారు ఒంటరిగా అయితే గెలిచేవారు కాదు అని, ఏపీ రాజకీయాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీరును తీవ్రంగా ఖండించారు, బాబు లాగా ఎవరితో పొత్తు పెట్టుకోబోమని బిజెపి మెడపై కత్తి పెట్టిన లొంగలేదని ప్రగల్బాలు పలుకుతున్నారు కేసీఆర్... అసలు మీతో ఏ పార్టీ పొత్తు పెట్టుకోవడానికి చూస్తుందో తెలపాలన్నారు, కాంగ్రెస్ పార్టీతోనా లేక బిజెపితోనా మీరు బిజెపి పార్టీతో కలవడానికి కాళ్ళ వేళ్ళ పడిన శసేమిరా అన్నారని స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ గారు పత్రిక ముఖంగా అన్న విషయం మర్చిపోయారా.. మీతో ఏ పార్టీ పొత్తుకు ఒప్పుకోకనే సింగిల్గా పోటీ చేస్తా అంటున్నారని తెలంగాణ ప్రజలకు తెలుసు అన్నారు, గత ఎన్నికల్లో మీరు కాంగ్రెస్ ను గెలిపిస్తే ఉత్తంకుమార్ రెడ్డి ఫైల్ పట్టుకొని అమరావతి, ఢిల్లీ, చుట్టూ తిరగాలని తెలంగాణ ఆగమవుతుందని సాధించుకున్నది దీని కోసమేనా అని ఎన్నికల ప్రచారంలో తెలంగాణ సెంటిమెంట్ మళ్లీ రగిలించలేదా అని గుర్తు చేశారు, మళ్ళా అదే తంతుగా చంద్రబాబు నాయుడు తెలంగాణ ను ఎన్డీఏ కూటమితో వస్తున్నాడని తెలంగాణ ను ఆంధ్రాతో కలిపేస్తాడని మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ వాడుకుందామని చూస్తున్నారు, రెండుసార్లు తెలంగాణ ప్రజలు నమ్మి ఓటేసి గెలిపిస్తే ఏం చేశారు స్థానిక పార్టీని టిఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చి మహారాష్ట్ర లో తెలంగాణ సొమ్ము తో పోటీ చేయలేదా... దేశ్ కి నేత కావాలని చూడలేదా ఆంధ్రాలో నీ పార్టీ తరపున అధ్యక్షుని ప్రకటించలేదా నువ్వు చేస్తే తప్పు లేదు కానీ ఇక్కడే పుట్టి రెండు రాష్ట్రాలను మచ్చ లేకుండా పాలించిన పార్టీ సంపాదన సృష్టించిన టిడిపి పార్టీ వస్తే తప్పు... ఖబర్దార్ కెసిఆర్ మీరు మీ అబ్బాయి కేటీఆర్ చంద్రబాబుపై,టిడిపి పై నోటికొచ్చినట్లు మాట్లాడే టిడిపి అభిమానుల దెబ్బకు ఇంట్లో కూర్చున్నారు, జాగ్రత్తగా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడండి లేకుంటే బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా భూస్థాపితం అయిపోతుందని హెచ్చరించారు. అదేవిధంగా సిఎం రేవంత్ రెడ్డి టీటీడీ దేవస్థానం పై చేసిన వ్యాఖ్యలు తెలంగాణ నుండి టీటీడీ సిఫారసు లెటర్లను స్పందించట్లేదని ఉద్దేశించి మాట్లాడి తెలంగాణ ప్రజలను రెచ్చగొడుతూ టిటిడి చైర్మన్ ను ప్రాధేయపడేది ఏంటి వాళ్లకు టిటిడి దేవస్థానం ఉంటే మనకు యాదాద్రి దేవస్థానం లేదా.. అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి అందరివాడని వారిపై భక్తులకు ద్వేషం వచ్చేలా మాట్లాడిన తీరు రాష్ట్రానికి మంచిది కాదని దేవస్థానాల మధ్య తేడాలు చూపకూడదని రాజకీయాలలో దేవుళ్లను లాగ వద్దని టిటిడి లడ్డు విషయంలో జగన్ పరిస్థితి ఓటమి పాలై ఏమైందో గుర్తుంచుకోవాలని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# కార్పరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ



**తెలంగాణ ముచ్చట్లు :** మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్, డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ, హెచ్ఎంటి స్వర్ణపూరి కాలనీలలో రూ. 1 కోటి 26 లక్షల 80 వేల రూపాయల తో నూతన సీసీ రోడ్ల పనులకు స్థానిక నాయకులతో కలసి పిఏసీ చైర్మన్, శాసన సభ్యుడు ఆరెకపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొని శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.డివిజన్ లో మౌలిక వసతులు అనేవి కాలనీలు, బస్తీల అభివృద్ధికి సూచికను తెలియజేస్తాయని అన్నారు, ప్రజలకు నిత్యం అవసరమైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు, కరెంటు వంటి కనీస నిత్యావసర మౌలిక వసతులు ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.శ్రీ సాయి నగర్ కాలనీ లో రూ.38.00 లక్షలు,డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ లో రూ.44.80 లక్షలు ,3. హెచ్ఎంటి స్వర్ణపూరి కాలనీలో రూ.44 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెట్టు కూలిపోతే ఎవరు పట్టించుకోరా - కొమ్మిడి మహిపాల్ రెడ్డి

**తెలంగాణ ముచ్చట్లు :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం పక్కన మొన్న పడ్డ భారీ వర్షం కారణంగా చెట్టు విరిగి రెండు రోజులు అవుతున్న అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అక్కడికి వెళ్లి చెట్టును బిజెపి కార్యకర్తలతో కలిసి తొలగించారు. మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు, స్థానికులు ఇబ్బంది చెందుతున్నారని చెట్టు కూలి రెండు రోజులైనా ఆ చెట్టును తొలగించలేదని, ఈ మార్గంలో కార్లు, స్కూల్ బస్సులు అతికష్టం మీద ముందుకు వెళ్తున్నాయని స్థానికులకు ఇబ్బందిగా కలగకుండా ఉండేందుకు తామే స్వయంగా తొలగించానని వెల్లడించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక
సోమవారం 24-03- 2024


# భద్రాచలం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు సీఎం, డిప్యూటీ సీఎంలకు ఆహ్వానం





**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**
భద్రాచలంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి కొండా సురేఖ, భద్రాచలం దేవస్థానం అర్చకులు, అధికారులు ఆహ్వానించారు.ఆదివారం సీఎం నివాసంలో స్వయంగా కలిసి సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా వారు శ్రీరామనవని బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంబంధించి అవసరమైన భూసేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి సీఎం రేవంత్ రెడ్డి తెలుసుకున్నారు. అవసరమైన భూసేకరణ, నిధులకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు, మహిళలకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు - డాక్టర్ మట్టా

**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
ఆదివారం – పెనుబల్లి మండలం,పెనుబల్లి మేజర్ పంచాయతీ గ్రామం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలం ముస్లిం సోదరులకు, మహిళలకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు అందించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ . పెనుబల్లి మసీద్ లో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధన లో పాల్గొని సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు అందరికి ముందుగా పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెనుబల్లి మండలం ముస్లిం సోదరులు, మహిళ లు పాల్గొన్నారు.





# సభ్యుల ఆమోదంతో గోపా సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఐఎంఏ హాల్ నందు ఆదివారం గౌడ్ అఫీషియన్స్ %ఔ% ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షులు గుడిద శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమలు నిర్వహించామని గౌడ విద్యార్థులకు మెటీరియల్, నగదు బహుమతి పురస్కారాలు , నూతనంగా ప్రభుత్వం ఉద్యోగం పొందిన గౌడ్ ల ను సన్మానించడం , వన భోజనాలు , చదువులలో ముందుండి ఆర్థికంగా వెసులుబాటు లేని విద్యార్థులకు దాతలు ద్వారా సహాయం అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు . కార్యదర్శి రిపోర్టను మరికంటి వెంకటేశ్వర గౌడ్ , ఫైనాన్స్ రిపోర్టను కప్పుల మధు గౌడ్ సభలో వార్షికని వేదికలు ప్రవేశపెట్టాగా సభ్యులందరూ ఆమోదించనైనది . సభ్యుల ఆమోదంతో గోపా సంఘానికి ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది . గోపా జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ బోల్లికొండ శ్రీనివాసరావు గౌడ్ , ప్రధాన కార్యదర్శి బోలగాని శ్రీనివాసరావు గౌడ్ , కోశాధికారి గండు యాదగిరి గౌడ్ లు. ఎన్నికల సమన్వయకర్తగా బిచ్చల తిరుమలరావు వ్యవహరించడం జరిగింది . ఈ సందర్భంగా గోపా నూతన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బోల్లికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోయే రోజులలో ఇంకెన్నో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ , ఆరోగ్య చైతన్య సదాసులు , విద్యార్థుల కోసం మెరిట్ అవార్డులు , నగదు బహుమతి పురస్కారాలని అందజేయడం జరుగుతుందని అన్నారు . ప్రధాన కార్యదర్శి బోలగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ సభ్యత్వ నమోదును కొనసాగిస్తూ గోపా సంఘాని బలోపేతం చేసి , అందరికీ అందుబాటులో గోపా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు . గోపా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండి సామన్న మాట్లాడుతూ గోపా సంఘాన్ని అన్ని జిల్లాలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు . అన్ని జిల్లాల కంటే ఖమ్మం జిల్లలో గోపా సంఘం కార్యక్రమాలు చాలా చైతన్యవంతంగా చేపడుతుందని అన్నారు . సుప్రీం కోర్ట్ న్యాయవాది ఈడా శేషగిరిరావు గౌడ్ మాట్లాడుతూ గోపా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి ఎక్కువ మంది సభ్యులను చేర్పించి , సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జీవీ శ్రీనివాస్ గౌడ్ , ఉపాధ్యక్షులు ముద్దగొని రామ్మోహన్ గౌడ్ , చెక్కిళ్ల మధుసూదన్ గౌడ్ ,ఖమ్మం గౌడ సంఘం నాయకులు అమర గాని వెంకన్న గౌడ్ , బోడపట్ల వెంకన్న గౌడ్ , తెలంగాణ గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్ , మల్లయ్య స్వామి గౌడ్ (ఏసీపీ )పోతాగాని కృష్ణారావు గౌడ్ , ఉడుగు శ్రీనివాసరావు గౌడ్ ,రాష్ట్ర గౌడ సంఘం ఉ పాధ్యక్షులు చింతలపాటి వెంకటేశ్వరరావు గౌడ్ , పబ్బత్త శ్రీనివాసరావు గౌడ్ డిఈ , కందిమల్ల పద్మనాభరావు గౌడ్ , తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్ , సింగం జనార్దన్ గౌడ్ ,తిరుపతమ్మ గౌడ్ , సుజాత గౌడ్ , ఝాన్సీ గౌడ్ , శ్రీదేవి గౌడ్ , సురేందర్ గౌడ్ , రామకృష్ణ గౌడ్ , శరత్ గౌడ్ , మారగాని సుదర్శన్ గౌడ్ , వెంకటేశ్వర గౌడ్ , నాగేశ్వర గౌడ్ , టేకుమట్ల హుస్సేన్ గౌడ్ , యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు .






# మహబూబ్ నగర్ ప్రతిష్టను మరింత పెంచుదాం : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ..



**తెలంగాణ ముచ్చట్లు :**
మహబూబ్ నగర్ పట్టణం షాలీమార్ ఫంక్షన్ హాల్
మహబూబ్ నగర్ ప్రతిష్టను మరింత పెంచుదాం : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు మహబూబ్ నగర్ ప్రతిష్టను మరింత పెంచుదాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని షాలిమార్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం సోదరులకు, ఎమ్మెల్యే గారు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ప్రత్యేక నమాజు అనంతరం ఆయన ముస్లిం సోదరులతో ఉపవాస దీక్షలు విరమింపచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరం కలిసి మెలిసి పండుగలు పర్వదినాలు వేడుకలను ఘనంగా జరుపుకుందాం అని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ నుంచి మునిసిపల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ ను అందరం కలిసి స్వచ్ఛ పట్టణంగా అభివృద్ధి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ఉపాధ్యక్షుడు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సద్దార్ ఖాసీ గౌస్, రీగల్ రహెమాన్, మజీద్ బాయ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, జాకీర్, బుద్దారం సుధాకర్ రెడ్డి, అజ్మత్ అలి, టంకర కృష్ణయ్య యాదవ్, ఫైసల్, ఏర్పుల నాగరాజు, ఇసాఅమోధి , నవనీతమ్మ, మతీన్, మోయీజ్, ఇమ్రాన్, చర్ల శ్రీనివాసులు, పీర్ మహ్మద్ సాదిక్, ప్రశాంత్ , డిఎస్పీ డిఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐలు అప్పయ్య, ఎజాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. ప్రతిష్టను మరింత పెంచుదాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని షాలిమార్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం సోదరులకు, ఎమ్మెల్యే గారు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ప్రత్యేక నమాజు అనంతరం ఆయన ముస్లిం సోదరులతో ఉపవాస దీక్షలు విరమింపచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరం కలిసి మెలిసి పండుగలు పర్వదినాలు వేడుకలను ఘనంగా జరుపుకుందాం అని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ నుంచి మునిసిపల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ ను అందరం కలిసి స్వచ్ఛ పట్టణంగా అభివృద్ధి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ఉపాధ్యక్షుడు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సద్దార్ ఖాసీ గౌస్, రీగల్ రహెమాన్, మజీద్ బాయ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, జాకీర్, బుద్దారం సుధాకర్ రెడ్డి, అజ్మత్ అలి, టంకర కృష్ణయ్య యాదవ్, ఫైసల్, ఏర్పుల నాగరాజు, ఇసాఅమోధి , నవనీతమ్మ, మతీన్, మోయీజ్, ఇమ్రాన్, చర్ల శ్రీనివాసులు, పీర్ మహ్మద్ సాదిక్, ప్రశాంత్ , డిఎస్పీ డిఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐలు అప్పయ్య, ఎజాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# కవులకు అధ్యయనం అత్యవసరం




**తెలంగాణ ముచ్చట్లు :** :సాహిత్య రంగంలో రాణించాలనుకునే కవులు,రచయితలు తప్పనిసరిగా అధ్యయనం చేయాలి అప్పుడే వారిలో సాహిత్యం పట్ల సరైన అవగాహన ఏర్పడుతుందని,భాష,భావం బలంగా చెప్పే అవకాశం దొరుకుతుందని,పరిశీలనా దృష్టితో చదివి అవగాహన చేసుకుని నిర్దిష్టమైన భావాలతో తమ కలాన్ని బలంగా వినిపించినప్పుడే సాహిత్య రంగంలో నిలుదొక్కుకోగలరని కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వరరావు అన్నారు.వేమన కవితామయం,తపస్వీ మనోహరం సంయుక్తంగా నిర్వహించిన కవితా సంపుటాల పురస్కారాల ప్రదాన సభ శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయంలో ఆదివారం ఏర్పాటైంది.ఈ సభకు ముఖ్య అతిథిగా ఆయన ప్రసంగించారు.

విజేతలు:

పద్మావతి రాంభక్త ( మెతుకు వెలుగులు), యాములపల్లి నరసిరెడ్డి (శిలావృక్షం),వైరాగ్యం ప్రభాకర్ (ఆకాశమంత),బగాది వెంకటరావు (బగాది బాసలు),వైతాళీయ కుచేలోపాఖ్యానం( మంత్రవాది వీర వెంకట సత్యనారాయణ,కడలి కవితా ప్రసూనాలు( కడలి ప్రకాశరావు).వారికి నగదు బహుమతులను సభలో అందించారు.సభకు ఈ వేమన అధ్యక్షత వహించారు.వక్తలుగా సురంగి మోహనరావు,జంధ్యాల శరత్ బాబు,ఈ వేమన , బుర్రి కుమార్ రాజు, బలివాడ తేజస్విని ప్రసంగించారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడికి ఎర్రబెల్లి పరామర్శ

**తెలంగాణ ముచ్చట్లు :** ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడిని మాజీ మంత్రి,పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు.రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలకుంట్ల వెంకన్నకు ఆరెపల్లి ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ లో గుండె సంబంధిత వ్యాధితో స్టంట్ వేయగా ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాస్పిటల్ కి వెళ్లి బాధితుడిని పరామర్శించారు.పరామర్శించిన వారిలో ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,గ్రామ మాజీ సర్పంచ్ కర్ర సరితా రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు,మాజీ వార్డ్ సభ్యులు నేరెళ్ల రాములు,తదితరులు పాల్గొన్నారు.



# గులాబీ దళంలో జోష్...

రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయి రాజకీయంగా ఆటుపోట్లను ఎదుర్కొంటున్న బీఆర్ఎస్‌లో కరీంనగర్‌లో ఆదివారం జరిగిన సిల్వర్‌జూబ్లీ సభ సన్నాహక సమావేశం ఉత్సాహం నింపింది. అధిష్ఠానం ఆశించిన దానికంటే రెట్టింపు సంఖ్యలో తరలివచ్చారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని నాలుగు జిల్లాల నుంచి సుమారు నాలుగు వేల మంది ఈ సన్నాహక సమావేశానికి హాజరవుతారని అంచనా వేసిన ఆ పార్టీ నాయకత్వం అందుకు తగిన ఏర్పాట్లు చేసింది. అంతకు రెట్టింపు సంఖ్యలో పార్టీనేతలు,శ్రేణులు ఈ సమావేశానికి తరలివచ్చారు. పార్టీ నేతల్లో, శ్రేణుల్లో ఉన్న ఉత్సాహాన్ని చూసిన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీ రామారావు వారిలో మరింత జోష్‌ను నింపేందుకు మళ్ళీ అధికారంలోకి వచ్చేది మనమే... పార్టీ కార్యకర్తలను, నేతలను ఇబ్బంది పెడుతున్నవారిని ఎవరిని వదిలిపెట్టేది లేదు అంటూ మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు ద్వితీయశ్రేణి నేతలకు, కార్యకర్తలకు పదవులు ఇవ్వలేక పోయామని, ఏప్రిల్ 27 నుంచి పార్టీలో కొత్తగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తామని, ప్రజల్లో నిత్యం తిరుగుతూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఉండే నాయకులకు, కార్యకర్తలకు తప్పకుండా ప్రాధాన్యం ఇస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. సభ్యత్వ నమోదు తర్వాత రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తామని తెలిపారు.

# మత విద్వేషాలకు పునాది వేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం

## ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అడుగడుగునా అవహేళన చేస్తున్న మోదీ ప్రభుత్వం

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం తో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుంది

## ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి

**తెలంగాణ ముచ్చట్లు :** :హింసలేని స్వతంత్ర పోరాటంలో విజయం సాధించిన భారత దేశం నేడు మత విద్వేషాలకు బీజేపీ ప్రభుత్వం పునాది వేస్తోందని ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,రేవూరి ప్రకాశ్ రెడ్డి లు అన్నారు.ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పిలుపుతో దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీ,కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా,హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెండు జిల్లాకు ఇంచార్జ్ లుగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్,రాయల నాగేశ్వర్ రావు లను నియమించారు.ఈ సన్నాహక సమావేశంలో పరకాల నియోజకవర్గ శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అడుగడుగునా మోడీ ప్రభుత్వం అవహేళన చేస్తుందని మండిపడ్డారు.రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ దేశ ప్రజల హక్కులను హరించే కుట్రలో భాగమే అంబేద్కర్ ను అవమానించడమేనని అన్నారు.దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ రాజ్యంగాన్ని పరిరక్షిస్తుందని తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన భారత దేశం బలమైన రాజ్యంగా విలువలతో కూడిన అభివృద్ధి చెందిన దేశమని అన్నారు.రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ద్వారా దేశ ప్రజల్లో సమానత్వం, సౌభ్రాతుత్వం పట్ల పాదయాత్ర చేసి దేశ ప్రజలను చైతన్యవంతం చేశారని గడిచిన 11 ఏళ్లుగా రాజ్యాంగాన్ని రాజ్యంగా విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు.జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై చేసిన ప్రసంగం పై దేశవ్యాప్తంగా ప్రశ్నించాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. రాజ్యాంగ విలువలని గౌరవించే విధంగా రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకున్నదని తెలిపారు.భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే మన దేశంలో మతకల్లోలాలు సృష్టించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం పట్ల దేశ నలుమూలల నుంచి సమాధానం చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని






పేర్కొన్నారు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మన దేశ భవిష్యత్ కోసం మన నినాదమని అన్నారు. మండల స్థాయి,గ్రామ స్థాయి,డివిజన్ లలో మనమంతా ఒక్కటే రాజ్యాంగం మన హక్కుల పరిరక్షణకు కొరకు నిలువుటద్దమని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు.ఏప్రిల్ నెలలో పాదయాత్ర ద్వారా గ్రామ గ్రామాన పర్యటిస్తూ రాజ్యంగా విలువలని కాపాడేలా ప్రజలను మరింత చైతన్యవంతులని చేయాలని పిలుపునిచ్చారు. నూతన పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పార్టీ విధేయతకు కట్టుబడి ఉన్నారని వారి ఆదర్శాలను,ఆదేశాలను పాటిస్తూ పార్టీ పరంగా పిలుపునిచ్చిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ద్వంద విధానాలపై ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ వీడియోని ఈ సందర్భంగా తిలకించారు.సమావేశ అనంతరం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేశారు.ఈ సమావేశంలో హనుమకొండ,వరంగల్ జిల్లాల మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.



# మెదక్ కలెక్టర్‌ను చూసిన జనం ఫిదా!

చిన్న ప్రభుత్వ ఉద్యోగం రాగానే కొంతమంది మామూలుగా ఫీల్ కారు. ఇక వారి స్టయిల్ హద్దు అనేది ఉండదు. కానీ ఎప్పుడు బిజీగా ఉండే ఓ జిల్లా కలెక్టర్.. తన సింపుల్ సిటీ అంటే ఏంటో చూపించాడు. తన భార్యతో కలిసి ఒకటి కాదు రెండు 20 కిలోమీటర్ల మేర సైకిల్ తొక్కారు. మెదక్ నుండి రామయంపేట వరికు సైకిల్ తొక్కుతూ వెళ్లారు. రిటర్న్‌లో సాధారణ వ్యక్తిలాగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు.మెదక్ జిల్లా రామాయంపేటలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పర్యటించారు. ఆదివారం(మార్చి 23) ఉదయం మెదక్ జిల్లా కేంద్రం నుండి 20 కిలోమీటర్ల మేర సైకిల్ పై ప్రయాణం చేసిన కలెక్టర్ రామయంపేట ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించారు. మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం దృష్ట్యా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఆర్టీసీ బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను పరిశీలించి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆర్టీసీ బస్సులో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు జిల్లా కలెక్టర్ రాహుల్. తిరిగి మెదక్‌కు సామాన్య ప్రయాణికుడి లాగా తన భార్యతో కలిసి ఆయన ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి మెదక్ వెళ్లారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందున మహిళలు 70% మేర ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నారని తెలిపారు. వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఏది ఏమైనా ఓ జిల్లా కలెక్టర్ ఇలా సైకిల్ పై రావడం.. మళ్ళీ బస్సులో అందరితో కలిసి సింపుల్ గా వెళ్లడం చూసి అందరూ షాక్ అయ్యారు





తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



## సినిమా



## ఆ ప్రేమకు సమంత ఎమోషనల్..

టాలీవుడ్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఏమాయ చేసావే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన సామ్.. అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోలందరి సరనస సూపర్ హిట్ చిత్రాల్లో నటించి స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. సౌత్ ఇండస్ట్రీలో అత్యధిక పారితోషికం తీసుకునే హీరోయిన్ గా నిలిచింది సామ్. అయితే కొన్నాళ్లుగా సామ్ పర్సనల్ లైఫ్ ఒడిదుడుకులతో సాగుతున్న సంగతి తెలిసిందే. విడాకుల తర్వాత మానసిక ఒత్తిడి.. మయోసైటిస్ సమస్యతో పోరాడుతుంది సామ్. దీంతో కొన్ని నెలలుగా ఆమె సినిమాల్లో నటించడం లేదు. ఆరోగ్యం పూర్తిగా శ్రద్ధ తీసుకున్న సామ్.. ఇన్నాళ్లు విశ్రాంతి తీసుకుంది. ఇప్పుడిప్పుడే తిరిగి సినిమాల్లో యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నిస్తుంది. ప్రస్తుతం అటు సినిమాలను ఒప్పుకుంటూ.. అలాగే ఇటు నిర్మాతగానూ మారింది. ఇదిలా ఉంటే.. ఇటీల తమిళ చిత్రపరిశ్రమలో జరిగిన ఓ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న సామ్.. అక్కడ అభిమానుల ప్రేమ చూసి ఎమోషనల్ అయ్యింది. సమంత స్టేజ్ పైకి వెళ్లగానే.. ఆమెకు ఘన స్వాగతం పలుకుతూ అక్కడున్న ఫ్యాన్స్ సమంత పేరును గట్టిగా అరవడం స్టార్ట్ చేశారు. అభిమానుల ప్రేమ చూసి సామ్ భావోద్వేగానికి గురయ్యింది. ఆ తర్వాత నవ్వుతూ.. అవును సమంత.. ఇది నా పేరు అంటూ కళ్ల నిండా నీళ్లతో బదులు ఇచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలవుతుంది.సమంత తమిళంలో చివరిసారిగా కతువాకుల రెండు కాదల్ మూవీలో కనిపించింది. సమంత అథర్వ నటించిన 'బానా కాతడి' సినిమాతో తమిళ సినిమాలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. తమిశంసో విజయ్, సూర్య, ధనుష్, శివకార్తికేయన్, విజయ్ సేతుపతిల సరసన నటించి స్టార్ డమ్ సంపాదించుకుంది. ఇప్పుడిప్పుడే సామ్ తిరిగి సినిమాల్లో యాక్టివ్ అవుతుంది.




## ప్రతిరోజూ ఈ ఒక్క పని చేసి చూడండి..!




ఎండుద్రాక్ష ఆరోగ్యానికి అత్యంత శ్రేయస్కరమైన పండ్లలో ఒకటి. దీనిని నానబెట్టి తీసుకోవడం వల్ల శరీరానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. నల్ల ఎండుద్రాక్షలో అనేక పోషకాలు, ఖనిజాలు, విటమిన్లు ఉన్నాయి. ఇవి శరీర ఆరోగ్యానికి ఉపకరిస్తాయి. ప్రతి రోజూ కొన్ని నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షలు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఇప్పుడు నానబెట్టిన నల్ల ఎండుద్రాక్ష తినడం వల్ల కలిగే 7 ముఖ్యమైన ప్రయోజనాలను తెలుసుకుందాం.నల్ల ఎండుద్రాక్షలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో ఉన్న టాక్సిన్లను బయటకు పంపి శరీరాన్ని శుభ్రపరుస్తాయి. నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షను రోజూ తీసుకుంటే రక్తం శుభ్రంగా ఉండి శరీరంలోని అవయవాలు సక్రమంగా పనిచేస్తాయి.ఎండుద్రాక్షలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటు నియంత్రణకు సహాయపడుతుంది. ఇది రక్తనాళాలపై ఒత్తిడిని తగ్గించి హై బీపీ, లో బీపీ సమస్యల్ని సర్దుబాటు చేస్తుంది. రోజూ కొన్ని నానబెట్టిన ఎండుద్రాక్షలు తింటే రక్తపోటు సమస్యలు ఉండవు.ఎండుద్రాక్షలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఎప్పటికప్పుడు మలబద్ధకం సమస్య ఉన్నవారికి ఇది అత్యుత్తమ పరిష్కార మార్గం. ఫైబర్ జీర్ణశక్తిని పెంచి మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.నల్ల ఎండుద్రాక్షలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, విటమిన్ ఇ వంటి పోషకాలు రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. ఇవి శరీరాన్ని రోగాల నుంచి కాపాడి ఆరోగ్యాన్ని కాపాడుతాయి. రోగనిరోధక శక్తి పెరిగేలా చేసే ఒక మంచి ఆహారంగా ఇది పని చేస్తుంది.నల్ల ఎండుద్రాక్షలో కాల్షియం, ఐరన్ వంటి పోషకాలు నిద్రని మెరుగుపరచడంలో సహాయపడతాయి. నిద్రలేమితో బాధపడుతున్నవారు ఈ ఎండుద్రాక్షను తీసుకుంటే వారి నిద్ర క్రమం సక్రమంగా మారుతుంది. శరీరానికి కావలసిన శాంతి విశ్రాంతి లభిస్తుంది.ఎండుద్రాక్షలో ఉన్న కొన్ని రకాల ఖనిజాలు, పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే గుండె జబ్బులు రావడానికి అవకాశం ఉంటుంది. ఎండుద్రాక్ష తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. నల్ల ఎండుద్రాక్షలో ఐరన్, విటమిన్ బి వంటి పోషకాలు మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది నరాలు, మెదడు కణాలకు కావాల్సిన శక్తిని అందించి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. పెద్దవారిలో మతిమరుపు సమస్యలను తగ్గించడంలో కూడా ఎండుద్రాక్ష ఉపయోగపడుతుంది. ఈ విధంగా నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షను ప్రతిరోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## చరిత్రలో మరో మైలురాయిని అందుకున్న పతంజలి ఆయుర్వేద లిమిటెడ్..!




ఇటీవలి కాలంలో, బాబా రామ్‌దేవ్ కంపెనీ పతంజలి ఆయుర్వేదం బీమా రంగంలోకి ప్రవేశించింది. పతంజలి మాగ్మా జనరల్ ఇన్సూరెన్స్‌లో ప్రధాన వాటాను కొనుగోలు చేసింది. ఈ మేరకు ఒప్పందం పూర్తయిన తర్వాత, కంపెనీ ఈ బీమా సంస్థకు ప్రమోటర్‌గా మారింది. పతంజలి వ్యాపార పోర్ట్‌ఫోలియోను ముందుకు తీసుకెళ్లే దిశగా తొలి అడుగు పడింది.ఇది %ఖీవీజ+% రంగాన్ని దాటి ఆర్థిక సేవలలోకి పతంజలి వ్యూహాత్మక విస్తరణను ప్రతిబింబిస్తుంది. %ఖీవీజ+% ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన పతంజలి, దాని ప్రధాన వ్యాపారానికి మించి విస్తరిస్తోంది. భీమా వంటి ఆర్థిక సేవలలోకి ప్రవేశించడం, దాని గ్రూప్‌లోని నాలుగు కంపెనీలను %శూూ%ల ద్వారా లిస్ట్ చేయడంతో పాటు అందం, వ్యక్తిగత సంరక్షణ వంటి ఆహారేతర వ్యాపారాలపై కూడా దృష్టి సారించింది. పతంజలి షాంపూలు, సబ్బులు, ఫేస్ వాష్‌లు, లోషన్లు వంటి సహజ, ఆయుర్వేద ఉత్పత్తుల శ్రేణితో అందం, వ్యక్తిగత సంరక్షణ రంగంలోకి విస్తరించింది. పతంజలి జాతి దుస్తుల విభాగంలోకి కూడా ప్రవేశించి కుర్తా, పైజామా, జీన్స్‌లు వంటి దుస్తుల శ్రేణిలో ప్రవేశించింది. ఆయుర్వేద ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్, ఆరోగ్యకరమైన జీవనశైలికి అనుగుణంగా పతంజలి సహజ, మూలికా పదార్థాలపై ప్రాధాన్యత ఇస్తుంది. పతంజలికి బలమైన పంపిణీ నెట్‌వర్క్ ఉంది. ఇది గ్రామీణ, పట్టణ మార్కెట్లను సమర్థవంతంగా చేరుకుంటుంది. పతంజలి యోగా, ఆయుర్వేదాన్ని తన బ్రాండ్ గుర్తింపులో విజయవంతంగా అనుసంధానించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని, ప్రాచీన భారతీయ వారసత్వాన్ని ప్రోత్సహిస్తోంది.పతంజలి ఆయుర్వేదం తన ప్రపంచ విస్తరణ ద్వారా ప్రాచీన భారతీయ వైద్య విధానాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేస్తోంది. అమెరికా, యూరప్, ఆఫ్రికా, ఆసియాకు తన ఉత్పత్తుల ఎగుమతిని పెంచడం ద్వారా, పతంజలి అంతర్జాతీయ మార్కెట్లలో స్వదేశీ ఉత్పత్తులకు డిమాండ్‌ను బలోపేతం చేసింది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, అంతర్జాతీయ భాగస్వామ్యాలను ఉపయోగించి కంపెనీ తన ఉత్పత్తుల ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. దీనితో పాటు, యోగా, ఆయుర్వేద పరిశోధన కేంద్రాలను స్థాపించడం ద్వారా, పతంజలి ఆయుర్వేదాన్ని ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలో ప్రభావవంతమైన వైద్య వ్యవస్థగా ఏర్పాటు చేస్తోంది.

## 3 ఏళ్ల ప్రతీకారం తీర్చుకున్న ఆర్‌సీబీ..




ఐపీఎల్-18 తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) విజయం సాధించింది. బెంగళూరు జట్టు డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిన తర్వాత ఆర్‌సీబీ కేకేఆర్‌ను 3 సంవత్సరాల తర్వాత ఓడించింది.

ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు 175 పరుగుల లక్ష్యాన్ని 16.2 ఓవర్లలోనే ఛేదించింది. విరాట్ కోహ్లీ 59 పరుగులు చేసి నాటౌట్‌గా తిరిగి వచ్చాడు. కెప్టెన్ రజత్ పాటిదార్ 34 పరుగులు, ఫిల్ సాల్ట్ 56 పరుగులు చేశారు. కోల్‌కతా నుంచి వరుణ్ చక్రవర్తికి ఒక వికెట్ దక్కింది.టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ చేసిన కోల్‌కతా 8 వికెట్లు కోల్పోయి 174 పరుగులు చేసింది. కెప్టెన్ అజింక్య రహానె (56 పరుగులు) అర్ధశతకం సాధించాడు. సునీల్ నరైన్ 44 పరుగులు, అంగ్క్రిష్ రఘువంశీ 30 పరుగులు అందించారు. బెంగళూరు బౌలర్లలో కృనాల్ పాండ్యా 3 వికెట్లు పడగొట్టాడు. జోష్ హాజిల్‌వుడ్ 2 వికెట్లు పడగొట్టాడు. యశ్ దయాల్, రసిక్ సలాం, సుయాష్ శర్మ తలా ఒక వికెట్ పడగొట్టారు.ఇరుజట్లు: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ప్లేయింగ్ %శ×%): విరాట్ కోహ్లీ, ఫిలిప్ సాల్ట్ (వికెట్ కీపర్), రజత్ పాటిదార్ (కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, జితేష్ శర్మ, టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, రసిక్ దార్ సలాం, సుయాష్ శర్మ, జోష్ హాజిల్‌వుడ్, యష్ దయాళ్.కోల్‌కతా నైట్ రైడర్స్ (ప్లేయింగ్ %శ×%): క్వింటన్ డి కాక్(%ష%), వెంకటేష్ అయ్యర్, అజింక్య రహానే(%ఎ%), రింకు సింగ్, అంగ్క్రిష్ రఘువంశీ, సునీల్ నరైన్, ఆండ్రీ రస్సెల్, రమణ్‌దీప్ సింగ్, స్పెన్సర్ జాన్సన్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA, Printed at Amulya Publications and Printers Graphics, H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda, 506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor: BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in